# కరెంట్ అఫైర్స్

**1.** అంతర్జాతీయ వరి పరిశోధన సంస్థ (ఐఆర్ఆర్ఐ – ఇరి) దక్షిణ భారతదేశంలోని ఏ రాష్ట్రంలో ఆవిష్కరణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది? ('ఇరి'కి ఇప్పటికే వారణాసిలో ఇన్నోవేషన్ సెంటర్ అందుబాటులో ఉండగా దక్షిణ భారత్‌లో ఈ రాష్ట్రాన్ని ఎంచుకుంది.)

ఎ) తెలంగాణ బి) కర్ణాటక సి) తమిళనాడు డి) ఆంధ్రప్రదేశ్

**2.** మెల్‌బోర్న్‌లో జరిగిన జిమ్నాస్టిక్స్ ప్రపంచకప్‌లో కాంస్య పతకం సాధించి చరిత్ర సృష్టించిన హైదరాబాదీ అమ్మాయి బుడ్డా అరుణారెడ్డికి తెలంగాణ సీఎం కేసీఆర్ ఎంత మొత్తం నజరానా ప్రకటించారు?

ఎ) ₹ 50 లక్షలు బి) ₹ కోటి సి) ₹ 2 కోట్లు డి) ₹ 3 కోట్లు

**3.** మూడు రోజుల భారత పర్యటనలో భాగంగా 2018, మార్చి 3న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో దిల్లీలో సమావేశమైన వియత్నాం అధ్యక్షుడెవరు? (ఈ సందర్భంగా అణుశక్తి, వాణిజ్యం, వ్యవసాయ రంగాల్లో పరస్పర సహకారానికి మూడు ఒప్పందాలపై రెండు దేశాలు సంతకాలు చేశాయి.)

ఎ) ట్రాన్ డయ్ క్వాంగ్ బి) ప్రయూత్ చాన్ ఓచా

సి) హసనల్ బొల్కాయ్ డి) రోడ్రిగో దుతుర్తే

**4.** ప్రపంచంలోని ఏ ప్రాంతాన్నైనా తాకగల అత్యాధునిక క్షిపణులను అభివృద్ధి చేసినట్లు 2018, మార్చి 1న ఏ దేశాధ్యక్షుడు ప్రకటించారు?

ఎ) డొనాల్డ్ ట్రంప్, అమెరికా బి) మమ్నూన్ హుసేన్, పాకిస్థాన్

సి) వ్లాదిమిర్ పుతిన్, రష్యా డి) హసన్ రౌహనీ, ఇరాన్

**5.** దేశంలోని ఎనిమిది ప్రముఖ నగరాలను మహిళలకు మరింత సురక్షితంగా మార్చేందుకు ఉద్దేశించిన ఎంత మొత్తం విలువైన ప్రాజెక్టులకు 2018, మార్చి 1న కేంద్రం ఆమోదం తెలిపింది? (హైదరాబాద్, దిల్లీ, బెంగళూరు, ముంబయి, కోల్‌కతా, చెన్నై, అహ్మదాబాద్, లఖ్‌నవూ ఈ జాబితాలో ఉన్నాయి.)

ఎ) ₹ 1,900 కోట్లు బి) ₹ 2,400 కోట్లు

సి) ₹ 2,900 కోట్లు డి) ₹ 3,400 కోట్లు

**6.** 210 మీటర్ల ఎత్తుతో మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని అరేబియా సముద్రంలో నిర్మించే ప్రాజెక్టును ఏ సంస్థ దక్కించుకుంది? (మహారాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ఈ ప్రాజెక్టు వ్యయం దాదాపు రూ. 2,500 కోట్లు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన విగ్రహంగా ఇది రికార్డులకెక్కనుంది.)

ఎ) రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బి) అఫ్కాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్

సి) జీఎంఆర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డి) లార్సన్ అండ్ టుబ్రో లిమిటెడ్

**7.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

1. ప్రపంచంలోనే అతిపెద్ద సౌర విద్యుదుత్పత్తి కేంద్రాన్ని 2018, మార్చి 1న కర్ణాటకలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రారంభించారు.
2. తుమకూరు జిల్లాలోని పావగడ వద్ద ఏర్పాటుచేసిన ఈ కేంద్రం అయిదు గ్రామాల్లో 13,000 ఎకరాల్లో విస్తరించి ఉంది.
3. రూ. 16,500 కోట్ల ఖర్చుతో ఏర్పాటుచేసిన ఈ సౌర విద్యుదుత్పత్తి కేంద్రం సామర్థ్యం 2,000 మెగావాట్లు.
4. ఈ సౌర విద్యుదుత్పత్తి కేంద్రానికి 'శక్తిస్థల'గా నామకరణం చేశారు.

ఎ) 1, 2, 3 బి) 1, 2, 4 సి) 1, 3, 4 డి) అన్నీ

**8.** రంగారెడ్డి జిల్లాలోని తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీఎస్ఐఐసీ) వైమానిక సెజ్‌లో టాటా బోయింగ్ వైమానిక ఉత్పత్తుల పరిశ్రమను ఏ రోజున ప్రారంభించారు? (కేంద్ర రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్, టాటాసన్స్ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా, అమెరికా రాయబారి కెన్నత్ జస్టర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టుకు 2016, జూన్ 18న అప్పటి రక్షణ మంత్రి మనోహర్ పారికర్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. అపాచీ హెలికాప్టర్ భాగాలను ఈ కేంద్రంలో తయారు చేస్తున్నారు.)

ఎ) 2018, మార్చి 1 బి) 2018, మార్చి 2 సి) 2018, మార్చి 3 డి) 2018, మార్చి 4

**9.** మధుమేహానికి సంబంధించి సవరించిన వర్గీకరణను స్వీడన్ శాస్త్రవేత్తలు ఇటీవల ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ ప్రకారం ఈ వ్యాధిలో ఎన్ని విభిన్న రకాలు ఉన్నాయి? (ప్రస్తుతం మధుమేహాన్ని టైప్-1, టైప్-2 రకాలుగా మాత్రమే గుర్తిస్తున్నారు.)

ఎ) 3 బి) 4 సి) 5 డి) 6

**10.** జాతీయ జూనియర్ క్రికెట్ సెలక్షన్ కమిటీ ఛైర్మన్ పదవికి 2018, మార్చి 2న ఎవరు రాజీనామా చేశారు? (ఈయన నేతృత్వంలోని కమిటీ ఎంపిక చేసిన అండర్-19 జట్టు ప్రపంచకప్ గెలిచిన నెల రోజుల్లోపే ఈయన పదవికి రాజీనామా చేయడం గమనార్హం. ఈ పదవికి రాజీనామా చేసిన ఈయన కింగ్స్ ఎలెవన్ పంజాబ్ బౌలింగ్ కోచ్‌గా నియమితులయ్యారు.)

ఎ) వెంకటేష్ ప్రసాద్ బి) కపిల్‌దేవ్ సి) హర్భజన్ సింగ్ డి) జహీర్‌ఖాన్

**11.** ఐబీఎస్ఎఫ్ టీమ్ స్నూకర్ ప్రపంచకప్ విజేతగా భారత్ నిలిచింది. ఫైనల్లో 3 – 2తో భారత్ ఏ జట్టుపై విజయం సాధించింది? (భారత జట్టులో పంకజ్ అడ్వాణీ, మానస్ చంద్ర ఉన్నారు. టీమ్ స్నూకర్ ప్రపంచకప్‌ను నిర్వహించడం ఇదే తొలిసారి. ఈ పోటీలను దోహాలో నిర్వహించారు.)

ఎ) చైనా బి) పాకిస్థాన్ సి) రష్యా డి) జపాన్

**12.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

1. 2018లో తొలి రెండు నెలల్లో దేశవ్యాప్తంగా అయిదు రాష్ట్రాల్లో దేశ విదేశాల నుంచి పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు పారిశ్రామిక భాగస్వామ్య సదస్సులను నిర్వహించారు.
2. జనవరి 16 – 17 తేదీల్లో పశ్చిమ్ బంగ, ఫిబ్రవరి 3 – 4 తేదీల్లో అసోం, ఫిబ్రవరి 18 – 20 తేదీల్లో మహారాష్ట్ర, ఫిబ్రవరి 21 – 22 తేదీల్లో ఉత్తర్ ప్రదేశ్, ఫిబ్రవరి 24 – 26 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక భాగస్వామ్య సదస్సులను నిర్వహించాయి. అసోం, మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వాలు నిర్వహించిన సదస్సులకు ప్రధాని మోదీ హాజరయ్యారు.
3. ఈ అయిదు రాష్ట్రాలు నిర్వహించిన సదస్సుల్లో ₹ 12.1 లక్షల కోట్ల ఒప్పందాలతో మహారాష్ట్ర మొదటి స్థానంలో నిలిచింది. పెట్టుబడుల వేటలో ₹ 4,39,765 కోట్ల విలువైన ఒప్పందాలతో ఏపీ రెండో స్థానంలో ఉంది. తర్వాతి స్థానాల్లో ఉత్తర్ ప్రదేశ్ (₹ 4.28 లక్షల కోట్లు), పశ్చిమ్ బంగ (₹ 2.19 లక్షల కోట్లు), అసోం (₹ 0.7 లక్షల కోట్లు) నిలిచాయి.
4. రాష్ట్ర విభజన తర్వాత ఏపీ ప్రభుత్వం ఇప్పటివరకు నిర్వహించిన మూడు భాగస్వామ్య సదస్సుల్లో మొత్తం ₹ 15,49,960 కోట్ల పెట్టుబడులకు సంబంధించి 1615 ఒప్పందాలు కుదిరాయి.

ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 2, 4 డి) అన్నీ

**13.** ప్రస్తుత 2017 – 18 ఆర్థిక సంవత్సరంలో మూడో త్రైమాసికం (అక్టోబరు – డిసెంబరు)లో వృద్ధి రేటు ఎంత శాతంగా నమోదైనట్లు కేంద్రం ప్రకటించింది? (గత అయిదు త్రైమాసికాల్లోనే ఇది అధికం కావడం గమనార్హం)

ఎ) 7% బి) 7.2% సి) 7.4% డి) 7.6%

**14.** దేశంలోనే తొలి డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏ రాష్ట్రంలో అభివృద్ధి చేసే ప్రక్రియను ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది? (రెండో సైన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఉత్తర్ ప్రదేశ్‌లోని బుందేల్‌ఖండ్‌లో ఏర్పాటు చేస్తున్నారు.)

ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తెలంగాణ సి) కర్ణాటక డి) తమిళనాడు

**15.** బయో ఆసియా సదస్సును 2018 ఫిబ్రవరిలో ఎక్కడ నిర్వహించారు?

ఎ) బెంగళూరు బి) ముంబయి సి) హైదరాబాద్ డి) విశాఖపట్నం

**16.** దేశవ్యాప్తంగా పోలీస్ విభాగాల్లో మహిళలు కేవలం ఎంత శాతం మాత్రమే ఉన్నారని కేంద్ర హోం శాఖ ఇటీవల వెల్లడించింది. (దేశంలో అత్యధిక మహిళా ఉద్యోగులతో తమిళనాడు పోలీస్ శాఖ తొలి స్థానంలో నిలిచింది. కేవలం 2.47 శాతం మహిళా ఉద్యోగులతో తెలంగాణ పోలీస్ విభాగం చివరన ఉంది.)

ఎ) 6.28% బి) 7.28% సి) 8.28% డి) 9.28%

**17.** మెక్సికోలోని గ్వాడలహారాలో జరుగుతున్న సీనియర్ షూటింగ్ ప్రపంచకప్‌లో పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో స్వర్ణం సాధించిన భారతీయుడు?

ఎ) ఓం ప్రకాష్ బి) జీతురాయ్ సి) రనిందర్ సింగ్ డి) షాజర్ రిజ్వి

**సమాధానాలు**

**1-డి; 2-సి; 3-ఎ; 4-సి; 5-సి; 6-డి; 7-డి; 8-ఎ; 9-సి; 10-ఎ; 11-బి; 12-డి; 13-బి; 14-డి; 15-సి; 16-బి; 17-డి.**

**విజయ్ హజారే ట్రోఫీ - 2018**

- దేశవాళీ అత్యున్నత వన్డే టోర్నీ అయిన విజయ్ హజారే ట్రోఫీ – 2018 విజేతగా కర్ణాటక నిలిచింది.
- ఫిబ్రవరి 27న దిల్లీలోని ఫిరోజ్‌షా కోట్లా మైదానంలో జరిగిన ఫైనల్ పోరులో కర్ణాటక 41 పరుగుల తేడాతో సౌరాష్ట్రను ఓడించింది.
- అయిదేళ్లలో కర్ణాటక దేశవాళీ వన్డే టైటిల్‌ను గెలుచుకోవడం ఇది మూడోసారి.
- కర్ణాటక జట్టు కెప్టెన్‌గా కరుణ్‌నాయర్, సౌరాష్ట్ర కెప్టెన్‌గా చతేశ్వర్ పుజారా వ్యవహరించారు.
- విజయ్ హజారే ట్రోఫీ ఒక సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మన్‌గా మయాంక్ అగర్వాల్ (కర్ణాటక) రికార్డు సృష్టించాడు. ఇతడు 8 మ్యాచ్‌ల్లో 723 పరుగులు చేశాడు. గతంలో ఈ రికార్డు 607 పరుగులతో దినేష్ కార్తీక్ పేరిట ఉండేది.
- దేశవాళీ క్రికెట్‌లో ఒకే సీజన్‌లో అన్ని ఫార్మాట్‌లలో కలిపి అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాట్స్‌మన్‌గా కూడా మయాంక్ (2,141 పరుగులు) గుర్తింపు పొందాడు. ఇప్పటిదాకా ఈ రికార్డు ముంబయి క్రికెటర్ శ్రేయస్ అయ్యర్ (1947) పేరిట ఉండేది.

**90వ ఆస్కార్ పురస్కారాలు**

- 2018 మార్చి 5న అమెరికా లాస్ ఏంజెలెస్‌లోని డాల్బీ థియేటర్‌లో 90వ ఆస్కార్ పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ పురస్కారాల్లో అత్యధికంగా 13 నామినేషన్లు పొందిన 'షేప్ ఆఫ్ వాటర్' నాలుగు విభాగాల్లో ఆస్కార్ గెలుచుకుంది.
- ఉత్తమ చిత్రం 'షేప్ ఆఫ్ వాటర్'.
- ఉత్తమ నటుడు: గ్యారీ ఓల్డ్‌మ్యాన్ ('డార్కెస్ట్ అవర్' చిత్రంలో బ్రిటన్ మాజీ ప్రధానమంత్రి విన్‌స్టన్ పాత్రలో నటించి అవార్డు గెలుచుకున్నారు.)
- ఉత్తమ నటి: ఫ్రాన్సిస్ మెక్ డొర్మండ్ ('త్రీ బిల్ బోర్డ్స్ ఔట్‌సైడ్ ఎబ్బింగ్, మిస్సోరీ' అనే చిత్రంలో కన్నకూతురు అత్యాచారం, హత్యకు గురైతే న్యాయం కోసం రోడ్డెక్కి పోరాడిన తల్లి పాత్రలో నటించి పురస్కారాన్ని గెలుచుకున్నారు.)
- ఉత్తమ దర్శకుడు గుల్లెర్మో డెల్ టోరో (దర్శకుడిగా తొలి చిత్రం అయిన 'షేప్ ఆఫ్ వాటర్'కు ఈ పురస్కారాన్ని గెలుపొందారు.)
- ఉత్తమ విదేశీ భాషా చిత్రం: 'ఎ ఫెంటాస్టిక్ ఉమన్' (స్పానిష్)

**ముగ్గురు నూతన ముఖ్యమంత్రులు**

- లోక్‌సభ మాజీ స్పీకర్, మేఘాలయ మాజీ ముఖ్యమంత్రి, దివంగత పి.ఎ. సంగ్మా తనయుడు కాన్రాడ్ సంగ్మా మేఘాలయ నూతన ముఖ్యమంత్రిగా 2018 మార్చి 6న బాధ్యతలు చేపట్టారు. గవర్నర్ గంగా ప్రసాద్ ఈయనతో ప్రమాణం చేయించారు.
- నేషనల్ డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ (ఎన్‌డీపీపీ) అధినేత అయిన నెయిఫియు రియో 2018, మార్చి 8న నాగాలాండ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఈయన సీఎంగా బాధ్యతలు చేపట్టడం ఇది నాలుగోసారి. గవర్నర్ పి.బి. ఆచార్య ఆయనతో ప్రమాణం చేయించారు.

✪ త్రిపుర పదో ముఖ్యమంత్రిగా, తొలి భాజపా ముఖ్యమంత్రిగా విప్లవ్ కుమార్ దేవ్ 2018, మార్చి 9న ప్రమాణ స్వీకారం చేశారు. ఉప ముఖ్యమంత్రిగా జిష్ణుదేవ్ వర్మన్ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ తథాగత రాయ్ వీరిద్దరితో ప్రమాణం చేయించారు.

**ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ - 2018 -19**

✪ ఏపీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు 2018, మార్చి 8న 2018 – 19 సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టారు.

❖ బడ్జెట్ మొత్తం ₹ 1,91,063.61 కోట్లు

❖ రెవెన్యూ వ్యయం: ₹ 1,50,271.99

❖ మూలధన వ్యయం: ₹ 28,678,49 కోట్లు

❖ రెవెన్యూ మిగులు ₹ 5,235,23 కోట్లు

❖ రాష్ట్ర విభజన తర్వాత 2014 – 15 నుంచి ఇంతవరకు ప్రతి బడ్జెట్‌లోనూ కేటాయింపులు సగటున ₹ 15 వేల కోట్ల వరకు పెరుగుతూ వస్తుండగా, గత సంవత్సరానికీ ఇప్పటికీ కేటాయింపులు ఏకంగా ₹ 34,064.21 కోట్లు పెంచేయడం విశేషం.

❖ 2017 – 18 సవరించిన బడ్జెట్ అంచనాలతో పోలిస్తే 2018 – 19లో కేటాయింపులు 21.70 శాతం ఎక్కువగా ఉన్నాయి. ప్రభుత్వ ప్రాధాన్యతా రంగాలైన వ్యవసాయం, నీటిపారుదల, ఆరోగ్యం లాంటి రంగాలకు కేటాయింపులు పెంచారు. ఆర్థిక సేవల రంగాలకు 19.89 శాతం, సామాజిక సేవా రంగాలకు 30.92 శాతం, సాధారణ సేవలకు 14.16 శాతం చొప్పున అదనంగా పెంచారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు 35.91 శాతం, నీటిపారుదల, వరద నియంత్రణకు 32.95 శాతం, క్రీడలు, యువజన సర్వీసులకు 62.70 శాతం, గృహ నిర్మాణానికి 152 శాతం చొప్పున పెంచారు.

✪ పాకిస్థాన్ సెనేట్‌కు ఎన్నికైన తొలి హిందూ దళిత మహిళగా కృష్ణకుమారి కొల్హీ చరిత్ర సృష్టించారు. సింధ్ ప్రావిన్స్‌కు చెందిన కృష్ణకుమారి బిలావల్ భుట్టో జర్దారీ సారథ్యంలోని 'పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ' ప్రతినిధిగా పాక్ సెనేట్‌కు ఎన్నికయ్యారు. మైనారిటీలకు ప్రత్యేకించిన సింధ్ స్థానం నుంచి ఈమె ఎన్నికయ్యారు

**రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్**